**365వ అధ్యాయం**

## ٣٦٥ - بَابُ تَحْرِيمِ لُبْسِ الرَّجُلِ ثَوْباً مُزَعْفراً

## పురుషులు కాషాయ రంగు దుస్తులు ధరించటం నిషిద్ధం

١٨٠٠ - عَنْ أنسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: نَهى النَّبِيُّ ﷺ أَنْ يَتَزَعْفرَ الرَّجُلُ. متفقٌ عليه.

1800. హజ్రత్ అనస్ (రజి) కథనం: పురుషుడు కాషాయ రంగు దుస్తులు ధరించటాన్ని దైవప్రవక్త (సల్లం) వారించారు. (బుఖారీ-ముస్లిం)

*(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలోని లిబాస్ ప్రకరణాలు)*

١٨٠١ - وعَنْ عَبدِ اللهِ بن عَمْرِو بنِ العاصِ رَضِيَ اللهُ عَنْهُمَا قالَ: رَأى النَّبيُّ ﷺ عَلَيَّ ثَوْبَيْنِ مُعَصْفَرَينِ فقَالَ: «أُمُّكَ أَمَرَتْكَ بهذا؟» قلتُ: أَغسلُهُمَا؟ قال: «بَلْ أَحْرِقْهُمَا». وفي روايةٍ، فقالَ: «إِنَّ هذا مِنْ ثِيَابِ الكُفَّارِ فَلا تَلْبَسْهَا» رواه مسلم.

1801. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం: నేను రెండు పసుపు పచ్చదుస్తులు ధరించి ఉండగా దైవప్రవక్త (సల్లం) నన్ను చూసి, "ఈ దుస్తులు తొడుక్కోమని మీ అమ్మ చెప్పిందా?" అని అన్నారు. (దైవ ప్రవక్త(స) అయిష్టతను గ్రహించి) నేను, "వీటిని (రంగుపోయేలా) ఉతుక్కోమంటారా? (దైవప్రవక్తా!)" అని అడిగాను. అందుకాయన "కాదు, వాటిని కాల్చేయి" అన్నారు.
వేరొక ఉల్లేఖనం ప్రకారం ఆయన "ఇవి అవిశ్వాసుల దుస్తులు, వీటిని నువ్వు ధరించకు" అని అన్నారు.
(ముస్లిం)

*(సహీహ్ ముస్లింలోని లిబాస్ ప్రకరణం)*

### ముఖ్యాంశాలు

ఉన్‌పుర్ రంగు పసుపుపచ్చగా కాషాయ రంగును పోలి ఉంటుంది. సాధారణంగా స్త్రీలే ఈ రంగు దుస్తులు ధరిస్తారు. అదీగాక అవిశ్వాసుల్లో కొందరు తమ మత చిహ్నంగా ఈ రంగు దుస్తులు ధరిస్తారు. పై రెండు వర్గాలను అనుసరించకుండా ఉండటానికి ఈ హదీసులో అలాంటి రంగు దుస్తులు ధరించకూడదని చెప్పటం జరిగింది.